# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 389 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 19-3 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

- నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం
- భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం
- సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ

న్యూఢిల్లీ మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)

భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు.

-మిగతా 2 లో



## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

- అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం

హైదరాబాద్,

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినేట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై

-మిగతా 2 లో



## ఐఎస్ఎస్‌ను వీడిన సునీతా విలియమ్స్..

నేడు ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో ల్యాండింగ్

హైదరాబాద్,మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)

తొమ్మిది నెలలపాటు అంతరిక్షకేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ , బుచ్ విల్మోర్ తోపాటు మరో ఇద్దరు వ్యోమగాములు ఎట్టకేలకు భూమికి చేరబోతున్నారు. ఈ క్రమంలో ఐఎస్ఎస్ నుంచి వీరి తిరుగు ప్రయాణం మొదలైంది.వ్యోమగాములను భూమ్మీదకు తీసుకొచ్చేందుకు

-మిగతా 2 లో



# బీసీల లెక్కలు తీసి దాసుకోలె

- దుర్బుద్ధి ఉన్నోళ్లు ఈ సర్వేలో పాల్గొనలేదు
- ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కులగనన
- 50% మించొద్దని సుప్రీంకోర్టు చెప్పలేదు.. లెక్కలడిగింది
- 22 న ఢిల్లీ బీసీ సంఘాలు మీటింగ్ కి రాహుల్ వచ్చేలా ప్రయత్నం చేస్తా
- హైదరాబాద్ నుండి ఒక రైలు ఏర్పాటు చేద్దాం
- రాహుల్ గాంధీకి అభినందన సభ పెట్టండి
- బీసీ సంఘాల నేతలతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)

కుల గణన చేపట్టి బీసీల లెక్కలు తీసి గత ప్రభుత్వం మాదిరిగా తాము లాకర్లో దాచుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ అసెంబ్లీ కమిటీ హాలులో బీసీ సంఘాల నాయకులు ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తాము చాలా పకడ్బందీగా కులగనన సర్వే చేపట్టామని అన్నారు. కొంతమంది దుర్బుద్ధి ఉన్నోళ్లు సర్వేలో పాల్గొనలేదని చెప్పారు.

-మిగతా 2 లో



## కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

- హైడ్రా పేరుతో వసూళ్ల దందా
- పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు
- మాజీమంత్రి కేటీఆర్

హైదరాబాద్ మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)

అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో

-మిగతా 2 లో

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

- ఆదినుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
- దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే
- ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి


హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా

-మిగతా 2 లో



# భూములు తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పు



- సభ హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే
- ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న కాంగ్రెస్
- ఆంధ్రా జలదోపిడీతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీటి సమస్య
- చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)

శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుందని విమర్శించారు. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్‌చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్‌ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్‌ఎండీఏ ఆస్తులు

-మిగతా 2 లో



## పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

- చర్చల లేని రోజే కేసీఆర్ వచ్చి వెళతారు
- మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు
- దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు

వరంగల్,

గత పదేళ్లు దేవాదులను నిర్లక్ష్యం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైఎస్సార్ ఉన్నప్పుడే దేవాదుల ఫేజ్ 1 పూర్తయిందన్నారు. మూడో ఫేజ్ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దేవాదుల పంప్ హౌస్ ఫేజ్ 3

-మిగతా 2 లో



## చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణ

- ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం
- ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం కారాదని వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల

-మిగతా 2 లో

# సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

(మొదటి తరువాయి)

సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్–ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్‌ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని..మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖెల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.

# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

(మొదటి తరువాయి)

పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలు కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి తరువాయి)

చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ– వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిఫార్సుతో పాటు–ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు–కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు–ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80–90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

# భూములు తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పు

(మొదటి తరువాయి)

కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్ల అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. ఆంధ్ర జలదోపిడీ కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు.

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

(మొదటి తరువాయి)

బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్‌లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఐఎస్ఎస్‌ను వీడిన సునీతా విలియమ్స్..

(మొదటి తరువాయి)

అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్‌లోకి వ్యోమగాములు చేరుకున్నారు. అనంతరం ఈ వ్యోమనౌక అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయి భూమికి తిరిగి బయల్దేరింది. బుధవారం తెల్లవారుజామున 3:27 గంటలకు ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో స్పేస్ఎక్స్ క్యాప్సూల్ దిగుతుంది. భూమ్మీదకు వచ్చే ముందు ఐఎస్ఎస్‌లో వ్యోమగాములంతా ఫొటోలు తీసుకుంటూ సందడి చేశారు. ఇక స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్ ఐఎస్ఎస్‌ను వీడే అన్‌డాకింగ్ దృశ్యాలను అమెరికా అంతరిక్ష కేంద్రం నాసా ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది.

## బీసీల లెక్కలు తీసి దాసుకోలే

(మొదటి తరువాయి)

50 శాతానికి మించి రిజర్వేషన్ల పెంపు కుదరదని సుప్రీంకోర్టు చెప్పలేదని సీఎం అన్నారు. కుల గణనలో తీసిన లెక్కలు అడిగిందని అన్నారు ఇందు కోసం తాము ఎనిమిది పేజీల సెల్ఫ్ డిక్లరేషన్ సిద్ధం చేశామని చెప్పారు. బీసీ వర్గాలు ఓట్లు వేయడం వల్లే తాము అధికారంలోకి వచ్చామని వివరించారు.కూలగణన చేసి పూర్తిచేసిన ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా ప్రకటించామని సీఎం తెలిపారు. బీసీ కులగణన పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సీనియర్ మంత్రైన ఉత్తమ్ రెడ్డి చైర్మన్ గా, మంత్రి పొన్నం మెంబర్ గా నియమించామని చెప్పారు. అధికారులతో పని చేయించే నేత కావాలనే ఉత్తంకుమార్ రెడ్డి ని చైర్మన్ గా నియమించినట్లు చెప్పారు. డెడికేషన్ కమిషన్ వద్దని అధికారులు చెబితే తాను ఒప్పుకోలేదని బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంకటేశ్వరరావును చైర్మన్ గా నియమించినట్టు చెప్పారు. ఈనెల 22న ఢిల్లీలో జరిగే బీసీ సంఘాల మీటింగ్ కు గాంధీ వచ్చేలా ప్రయత్నం చేస్తానని సీఎం చెప్పారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లేందుకు ఒక రైలు ఏర్పాటు చేద్దామని, అన్నారు.ఆ బాధ్యతను పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రిజర్వేషన్లు పెంపు జనగణన లో కులగనన చేయాలని ప్రధాన డిమాండ్ పెట్టాలని అన్నారు. మనం ఒత్తిడి చేయకుంటే బిజెపి సర్కారు కులగనన చేపట్టబోధని అన్నారు. బీసీ కూలగనన కార్యాచరనలో పెట్టేలా చేసిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి అభినందన సభ ఏర్పాటు చేయాలని కోరారు. అది సూర్యపేట నా. పరేడ్ గ్రౌండా అనేది డిసైడ్ చేయాలని బీసీ సంఘాల నేతలకు చెప్పారు.

## చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణ

(మొదటి తరువాయి)

రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి.

## పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

(మొదటి తరువాయి)

లో భాగంగా నిర్మించిన మోటార్లను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఆన్ చేశారు. ఒక మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే తాపత్రయపడింది కానీ.. ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో 39 వేల కోట్లు– ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాధానం చెప్పాల్సి ఉంటది కాబట్టే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. చర్చ లేనిరోజునే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా వేశారు పొంగులేటి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు.. అందుకే చర్చ లేని సమయంలో.. బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే.. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.. కమీషన్ల కోసం శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్షయం చేశారు ఆరోపించారు. ఇక, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దాని కంటే రైతులు ఎక్కువ సాగు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల పంటల ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.. బడ్జెట్ సమావేశాల కంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చాం.. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళతాం.. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే్ ÷తులకు ఈ స్థితి వచ్చేది కాదు అన్నారు. ఇక, అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్షయమే కారణం.. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని ఆరోపించారు. ఒక లిఫ్టుతో ఆపరేట్ చేసినా 60–70 వేల ఎకరాల ఆయకట్టు–కు ప్రయోజనం చేకూరేది.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దేవాదుల ఆయకట్టుకు నీరందించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. స్టేషన్ ఘన్ పూర్, జనగామ,పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు నీరందుతుందన్నారు. గత పదేళ్లుగా దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

## తెలుగు పంచాంగం 19/3/2025,బుధవారం



సూర్యోదయం: ఉదయం 6:24
సూర్యాస్తమయం: సాయంత్రం 6:23
తిథి:
కృష్ణ పక్ష పంచమి: మార్చి 18 రాత్రి 10:09 నుండి మార్చి 20 రాత్రి 12:37 వరకు
నక్షత్రం:
విశాఖ: మార్చి 18 సాయంత్రం 5:51 నుండి మార్చి 19 రాత్రి 8:50 వరకు
అనూరాధ: మార్చి 19 రాత్రి 8:50 నుండి మార్చి 20 రాత్రి 11:31 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు):
రాహుకాలం: మధ్యాహ్నం 12:23 నుండి 1:53 వరకు
యమగండం: ఉదయం 7:54 నుండి 9:24 వరకు
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 11:59 నుండి 12:47 వరకు
వర్జ్యం: రాత్రి 1:17 నుండి 3:04 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు):
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:01 నుండి 12:49 వరకు

## ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పై పెరుమాండ్ల సురేష్ హర్షం



**హైదరాబాద్,మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మాదిగల పదేళ్ల ప్రతిష్టాత్మక డిమాండ్దైన ఎస్సీ వర్గీకరణ బిల్లు తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా మాదిగల కోర్కె నెరవేర్చిన ముఖ్యమంత్రిని కొనియాడారు. సురేష్ మాట్లాడుతూ, ఈ విజయానికి 30 ఏండ్ల నిర్విరామ ఉద్యమం చేసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వమే కారణమని అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రాత్మక విజయంలో ఆయనకున్న ప్రాధాన్యతను గుర్తించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పోరాటానికి సహకరించిన ప్రతి ఒక్కరిని పరిగణనలోకి తీసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..



**కొందుర్గు, మార్చి18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కొందుర్గు మండలం టేకులపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి పరామర్శించారు. మోహన్ రెడ్డి కూతురు ప్రగతి రెడ్డి, మరికొందరు అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కారణంగా హైదరాబాద్ లోని కొత్తపేట లోని వారి నివాసం చేరుకుని మోహన్ రెడ్డికి సానుభూతి తెలియజేశారు. జరిగిన సంఘటన చాలా బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మరియు కొందుర్గు జడ్పి టిసి తనయుడు రామక్రిష్ణ,బిఅర్ఎస్ మాదేవ్ పూర్ రవిందర్ రెడ్డి, టేకులపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నారెడ్డి, శ్రీశైలం,వెంకటేష్, రాములు, ఆరిఫ్,తదితరులు మోహన్ రెడ్డి ని పరామర్శించారు..

# సమాజంలోని సమస్యలతో పాటు,తమ కుటుంబ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి


**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి,మార్చి18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** సమాజంలోని సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని,అటువంటి జర్నలిస్టులు తమ ఆరోగ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం టీయూడబ్ల్యూజే ( ఐజేయు) ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్లో మెడికోవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నో సమస్యల్ని వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చొరవ చూపుతారని చెప్పారు. మన దేశంలో ఎంతోమంది గొప్ప జర్నలిస్టులు ఉన్నారని, పెద్ద పెద్ద కుంభకోణాలను బయట పెట్టడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జర్నలిస్టులు సమయాభావం లేకుండా పని చేస్తుంటారు కాబట్టి, వారి సొంత ఆరోగ్యం పైన సైతం శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోతే డయాబెటిస్, బిపి, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు. శారీరకంగా ఫిట్ గా ఉండడం అనేది చాలా ముఖ్యమని, ఎన్ని కోట్లు పెట్టిన కొనలేనిది ఆరోగ్యమేనని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నిత్యం వ్యాయామం చేయడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. వ్యాయామం చేయడానికి తీరికలేని పరిస్థితుల్లో కనీసం ఫోన్లో మాట్లాడేటప్పుడు అయినా వాకింగ్ చేయడం ఉత్తమమని సూచించారు. నిత్యం వాకింగ్ చేయడం, వ్యాయామం చేయడం వల్ల అనేక వ్యాధుల్ని దరిచేరనీయకుండా చేయవచ్చుని అన్నారు. ఏదైనా వ్యాధిని ముందుగానే గుర్తించడం ఉత్తమం అని, అందులో భాగంగానే జర్నలిస్టులు ఈ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకొని తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం మేలని చెప్పారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ వంటి కార్యక్రమాలతో ఉచితంగా ఇంటింటికి వెళ్లి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటన్నిటిని అందరూ సద్వినియోగం చేసుకోవడమే, ప్రజల్లోకి కూడా తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి సీతారాం మాట్లాడుతూ ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని, మంచి జీవన శైలిని పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చుని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్య, వైద్యం అందించబడుతుందని ప్రశతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లోకి కి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మీడియా వారు సమాజంలో ఉన్న సమస్యల్ని పత్రికల్లో రాయడం ద్వారానే ఉన్నతాధికారులకు విషయాలు తెలుస్తాయని, తద్వారా అవి పరిష్కారం అవుతాయని చెప్పారు. కేవలం సమస్యలే కాకుండా ప్రభుత్వం చేసే మంచిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టి యు డబ్ల్యూ జె ప్రారంభమై 70 సంవత్సరాలు పైగా అవుతోందని, ఉమ్మడి జిల్లాలో 40 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో జర్నలిస్టుల కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించడమే కాకుండా, వైద్య పరంగా కూడా సహకారం అందించినట్లు చెప్పారు. జిల్లా వైద్యశాఖ అధికారులు కూడా సహాయం కోరిన వెంటనే ఆ సమయంలో స్పందించి జర్నలిస్టులకు ఇంటికి వచ్చి మరి సహాయం చేశారని తెలిపారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఆపద వచ్చినా ఆర్థికంగానే కాకుండా అండగా కూడా ఉంటుందని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనేక మంచి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ వైద్యరంగంపై ప్రత్యేక చొరవ తీసుకొని అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. నిత్యం ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జిల్లా వైద్యశాఖను బలోపేతం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో భారీగా ప్రసవాలు జరుగుతున్నాయని చెప్పడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న పరీక్షలు ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకుంటే ?10,000 ఖర్చు అవుతుందని, కాబట్టి ఇప్పుడు ఇక్కడ ఉచితంగా వచ్చిన ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి జర్నలిజం గొప్ప అవకాశం అని భావించి, వనపర్తి జిల్లాలో దాదాపు 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, మంచి ఆరోగ్యంతో జర్నలిస్టులు అందరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా డిపిఆర్ఓ సీతారాంను, జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులును, మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ దయా వాస్పనిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమ నిర్వహణను ముందుండి నడిపించిన జర్నలిస్టులు బొడ్డుపల్లి లక్ష్మణ్, మన్యం, తైలం అరుణ్ రాజ్ , గంధం దినేష్, కుమార్ లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, జర్నలిస్టులు, వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకి భారతరత్న ఇవ్వాలి

**-భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మూలం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు**
**-సామాజికవేత్త నీల రవీందర్**



**షాద్ నగర్, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** చెన్నైలో పుట్టి పెరిగిన శ్రీ పొట్టి శ్రీరాములు ముంబైలో రైల్వే ఉద్యోగం చేశారని చెప్పారు. ఆ తర్వాత గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై సబర్మతి ఆశ్రమానికి వెళ్లారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. గాంధీజీ స్ఫూర్తితో హరిజనులకు ఆలయ ప్రవేశం చేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గాంధీ స్మారక నిధి సంచాలకులుగా మద్రాస్ రాష్ట్రమంతా పర్యటించేవారని, తద్వారా ఆయనకు ప్రజా సమస్యలు తెలిసేవని చెప్పారు. ఇతరుల కోసం తమ జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడేవాడే నాయకుడిగా నిలుస్తాడని, శ్రీ పొట్టి శ్రీరాములు ఇందుకు నిదర్శనమని అన్నారు. చెన్నై రాయపేట రోడ్డులో గల శ్రీ బులుసు సాంబమూర్తి నివాసంలో నిరాహార దీక్ష ప్రారంభించారని, ఎంతో పట్టుదలతో దీక్షను కొనసాగించి చివరకు ప్రాణత్యాగం చేశారని వివరించారు. అటువంటి మహనీయుడికి భారతరత్న ఇవ్వాలని ఆయన కోరారు.

## నారసింహుడి సేవలో మిస్ యూనివర్స్..

**ఆలయంలో పూజలు చేసిన విశ్వసుందరి**





**యాదాద్రి భువనగిరి,మార్చి 18( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని మిస్ యూనివర్స్ విక్టోరియా క్జార్ థెయిల్విగ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమెకు యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కర్ రావు దర్శనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనం అనంతరం ప్రధానాలయ ముఖ మంటపంలో అర్చకులు ఆమెకు వేదాశీర్వచన ఆలయ ఈవో భాస్కర్ రావు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి ఫొటోను బహూకరించారు.

## ఎమ్మార్పీఎస్ దీక్షను నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసిన పద్మ నరసింహ



**తలకొండపల్లి, మార్చి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** : తలకొండపల్లి మండల పరిధిలో వర్గీకరణ సాధన కోసం 8వ రోజు దీక్షలో కూర్చున్న నాయకులు నిమ్మరసం తీసుకొని దీక్షను విరమించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటిసి పద్మా నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ, ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం గత 30 ఏళ్లుగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేసిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. పద్మా నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ, వికలాంగులు, వితంతువులు, వృద్ధుల ఆత్మగౌరవం కోసం పోరాడిన మందకృష్ణ మాదిగ చరిత్రలో నిలిచిపోయే నాయకుడని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స అందించడంలో ఆయన పాత్ర కీలకమైందని గుర్తుచేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు తమ వంతుగా సహకారం అందిస్తామని తెలిపారు. మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ సాధన కోసం ఎక్కడ వెనుకడుగు వేయకుండా పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని దీక్షలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కటికలపాడు పోతుగంటి కుమార్, జంగయ్య, పోతుగంటి గణేష్, పత్రిక విలేకరి మీసాల మహేష్, పోతుగంటి మహేష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అశ్వ ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు



**హైదరాబాద్, మార్చి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగింది. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో ఎల్బీనగర్ పోలీసులు ఈ కేసును నమోదు చేశారు. సుధీర్ రెడ్డి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ వంటి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది.

# షాద్ నగర్ పరమేశ్వర థియేటర్లో చావా సినిమా ప్రీ షో

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య .**



**షాద్ నగర్, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్ నగర్ పట్టణంలో 29-03-3025 మధ్యాహ్నం పరమేశ్వర థియేటర్ లో 2:00 గంటలకు చారిత్రక పురుషుల జీవిత గాథలు మనందరికీ స్ఫూర్తినిచ్చేలా గొప్ప కథతో రూపొందిన “చావా” సినిమాను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య ఆధ్వర్యంలో ఉచితంగా ప్రదర్శిస్తున్నారు.ఈ ప్రత్యేక ప్రదర్శన షాద్‌నగర్ పరిధిలోని పరమేశ్వర థియేటర్ లో జరుగుతుంది. చావా సినిమా శివాజీ మహారాజు తనయుడు సంభాజీ రాజు జీవితం, ఆయన వీరత్వం, ధైర్యసాహసాలు చాటిచెప్పే గొప్ప చారిత్రక చిత్రం. ఈ సినిమా దేశభక్తి, ధైర్యం, నమ్మకమే కాదు, యువతకు ఆదర్శంగా నిలిచే గొప్ప సందేశం అందిస్తుంది.ఈ ఉచిత ప్రదర్శన అందరికీ తెరిచివుంచారు. ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ఒక మహా యోధుడి గాథను పెద్ద తెరపై వీక్షించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నేతలు కోరుతున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. సామాజిక స్పృహ, చరిత్రను తెలియజేయడం, దేశభక్తి ప్రేరణ కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత ప్రదర్శనను ఏర్పాటు చేశారు.సినిమా ప్రదర్శనకు మీరూ హాజరై, ఓ మహా యోధుడి గాథను తెరపై ఆస్వాదించండి అని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ హాస్టళ్లు గురుకులాలకు సొంత భవనాల నిర్మాణం చెయ్యాలని టిఎస్ఎస్ఎఓ డిమాండ్



**హైదరాబాద్,మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

టిఎస్ఎస్ఎఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీనివాస్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను వేలం వేసి అమ్మే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు ప్రజా అవసరాలకు వినియోగించాల్సి ఉంటుందని, ముఖ్యంగా ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాల నిర్మాణానికి ఉపయోగించాలన్నారు. ఆయన పలు కీలక విషయాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం భూముల విక్రయాలను విరమించుకోవాలని, గతంలోనూ ప్రజల వ్యతిరేకత వల్ల అమ్మకాల ప్రక్రియను ఆపినట్లు గుర్తు చేశారు. ఈసారి కూడా అదే ధోరణిని అనుసరించాలని హెచ్చరించారు. హాస్టళ్లు సొంత భవనాలు లేక, అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, పెండింగ్‌లో ఉన్న హాస్టల్ గురుకులాల అద్దె బిల్లులను తక్షణమే చెల్లించాలని, విద్యార్థుల భవిష్యత్ పట్ల ప్రభుత్వం ప్రాధాన్యత చూపించాలి అని టిఎస్ఎస్ఎఓ విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ స్థలాలను పేదలకు ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వంటి అవసరాలకు వినియోగించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# కల్చరల్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్




**తలకొండపల్లి, మార్చి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంఈఓ చంప్లా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంఈఓ చంప్లా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకొని విజయం సాధించవలసిన అవసరాన్ని గుర్తు చేశారు. వారు సాధించిన విజయాలతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల, గ్రామానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్రావు మాట్లాడుతూ తన విద్యార్థి కాలం, మొదటి ఉద్యోగం, అలాగే పదవీ విరమణ కూడా అదే పాఠశాలలో జరగడం తనకు మధురమైన జ్ఞాపకాలుగా నిలిచిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు ముజీబుర్ రెహమాన్, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాసమూర్తి, అంబాజీ, మార్కెటింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అజిజ్ బి. నర్సింలు, రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, ఇతర నాయకులు పి. అశోక్, వి. శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నసీం సుల్తాన్, కేశవులు, శేఖర్, ఆదర్శ రావు, పరమేష్, కల్పనా, చంద్రకళ, ఆసియా, ఉమామహేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# ఎమరాల్డ్ స్వీట్ స్టోర్ ను సందర్శించిన కేవీఎన్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

హైదరాబాద్ పట్టణ కేంద్రంలోని ఇందిరా పార్క్ వద్ద ఈరోజు ప్రకృతి వ్యవసాయ నిపుణులు డాక్టర్ విజయరామ్ తో కలసి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి మరియు రాష్ట్ర ఆదర్శ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ప్రతినిధులు ఎమరాల్డ్ స్వీట్ స్టోర్‌ను సందర్శించారు. ఈ పర్యటనలో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన అనేక అంశాలను చర్చించి, అక్కడ అందుబాటులో ఉన్న ఉత్పత్తులన్నింటినీ పరిశీలించినట్లు సమాచారం. ఈ సందర్శన ద్వారా ప్రకృతి వ్యవసాయ ప్రమాణాలను మరింత అభివృద్ధి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# పాఠకులకు గమనిక:




**మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.**

**మమ్మల్ని సంప్రదించడానికి:**

**ఇమెయిల్:** neelagiriexpress@gmail.com

**సంప్రదింపు నెంబర్: 9705770909**

**మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.**

మీ గొంతుకకు మేమే వేదిక – నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# యాసంగి పంటలు ఎండిపోకుండా సరిపడా విద్యుత్ సరఫరాచేసే చర్యలు, తీసుకుంటాం

**–జిల్లా కలెక్టర్ఆదర్శ్ సురభి**



**వనపర్తి,మార్చి18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

జిల్లాలో యాసంగి పంటలు ఎండిపోకుండా ఉండేందుకు రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా అందించడమే కాకుండా, అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం తాండ పరిధిలో ఇటీవల ఎండిపోయిన వ్యవసాయ పొలాలను పరిశీలించారు. మొత్తం ఎన్ని ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని జిల్లా వ్యవసాయ అధికారిని ఆరా తీయగా, 36 మంది రైతులకు చెందిన 45 ఎకరాల వరకు పంట ఎండిపోయినట్లు చెప్పారు. స్థానిక రైతులు మాట్లాడుతూ తామంతా బోరు బావుల పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నామని, విద్యుత్ సరఫరాలో సమస్యల కారణంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని తమను ఆదుకోవాలని కలెక్టర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగిలో పంట వేసిన రైతుల పంటలు ఎండిపోకుండా బోరు బావుల ద్వారా నీరు అందించేందుకు సరిపడా విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ ఎస్ఈని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తప్పనిసరిగా పంటకు నీరు అందించేందుకు సరిపడా విద్యుత్ సరఫరా చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా కొత్తగా విద్యుత్ స్తంభాలు వేయించేందుకు అటవీ శాఖ నుంచి అభ్యంతరం ఉన్న నేపథ్యంలో, దానికి సంబంధించిన పూర్తి వివరాలు నివేదిక పంపాలని, దాని అనుగుణంగా కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించి సంబంధిత ప్రాంతంలో రైతులందరికీ విద్యుత్ సౌకర్యం కల్పించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పనుల పరిశీలన వనపర్తి మండల పరిధిలోని తిరుమలయ్య గట్టు ప్రాంతంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను అది అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో ఏ పనులు చేపిస్తున్నారని కలెక్టర్ ఆరా తీయగా, నీటి గుంతలు తీయించే పనులు చేయిస్తున్నట్లు డిఆర్డిఓ బదులిచ్చారు. ఉపాధి హామీ పనులు కొనసాగుతున్న పని ప్రదేశంలో చలువ నీడ, తాగునీటి ఏర్పాట్లు ఉన్నాయా అని ప్రశ్నించి తనిఖీ చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిఆర్డిఓకు సూచించారు. కూలీలతో మాట్లాడుతూ ఎన్ని గంటల వరకు పనిచేస్తున్నారని ప్రశ్నించగా, 12 గంటల వరకు పనిచేస్తున్నామని బదులిచ్చారు. డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ రాజశేఖర్, డిఈ శ్రీనివాసులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర వ్యవసాయ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంతోనే రాజీవ్ యువ వికాస పథకం

**–రాపోతు అనిల్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి**




**కల్వకుర్తి, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించిందని , యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్ తెలిపారు. సోమవారం తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమని అనిల్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుందని పేర్కొన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి 4 లక్షల వరకు రైతుతో రుణం మంజూరు చేస్తుందని తెలిపారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఏడాదిలోనే 55,000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి గారు అభివృద్ధితో పాటు అన్ని సంక్షేమ పథకాలు రెండు కళ్ళల్లాగా అమలు చేస్తూ ,అన్ని ప్రాంతాలను అన్ని వర్గా లకు న్యాయం చేస్తున్నాడని తెలిపారు .రాజీవ్ వికాస పథకంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండడం ఖాయమని తెలిపారు.

# విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

**– కడ్తాల్ పోలీసు ఇన్స్పెక్టర్ శివప్రసాద్**




**కడ్తాల్,మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని కడ్తాల్ పోలీసు ఇన్స్పెక్టర్ శివప్రసాద్ అన్నారు. మంగళం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోని మంచి నాయకత్వం లక్షణాలు పెంపొందించుకోవాలని క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానం ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణమని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# చందంపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





**చందంపేట, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి మరియు బిడ్డ ఆరోగ్యంగా ఉండగలరని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శిశు మరణాలను తగ్గించడంలో పౌష్టికాహారం, సమయానుకూల ఆరోగ్యపరీక్షలు, అలాగే ఆహారపు అలవాట్లు ప్రధాన పాత్ర పోషిస్తాయని ఆమె స్పష్టం చేశారు. పండ్లు, పాలు, కూరగాయలు, ఆకుకూరలు, ప్రోటీన్లు వంటి పౌష్టికాహార పదార్థాలను నియమిత మోతాదులో తీసుకోవడం ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. బుధవారం చందంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి గర్భిణీ స్త్రీలు, బాలింతలకి అందిస్తున్న సౌకర్యాలు, పౌష్టికాహారం వివరాలను మరియు రిజిస్టర్లను పరిశీలించారు. అంతేకాకుండా, కేంద్రం ఉపయోగించే పథకాలు ఎలా అమలు అవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, శిశు మరణాలు తల్లులతో పాటు కుటుంబాలకు తీవ్రమైన మానసిక వేదన కలిగిస్తాయని, ఇది నివారించడానికి సమర్థమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 28న జరగనున్న ఆరోగ్య మేళాకు హాజరై శిశు మరణాల నివారణ, గర్భిణీ స్త్రీల పౌష్టికాహారం గురించి అవగాహన పొందాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయటం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలు చేయినపుడు కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. కలెక్టర్ తమ పర్యటనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సందర్శించి వైద్య సిబ్బందితో మాట్లాడి, వారి హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి వెళ్లి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి, వారి చదువుల స్థాయిని పుస్తకాలు చదవడం మరియు ప్రశ్నల ద్వారా పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మి, వైద్యాధికారి చందూలాల్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ ఎస్ఓ కవిత పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి మెగా హెల్త్ శిబిరాలను సద్వినియోపరుచుకోండి






**క్లబ్ మల్టిపుల్ ఏరియా లీడర్, కోఆర్డినేటర్ సందడి నరేందర్ రెడ్డి, పి డి జి లయన్ జి చెన్న కిషన్ రెడ్డి,**

**వెల్దండ, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా హెల్త్ శిబిరాన్ని లయన్స్ క్లబ్ మల్టీపుల్ ఏరియా లీడర్, కోఆర్డినేటర్ సందడి నరేందర్ రెడ్డి, పి డి జి లయన్ జి. చెన్న కిషన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ పరీక్షలు 686 మందికి డాక్టర్ల బృందము డాక్టర్ వి. దామోదర్ రెడ్డి, డాక్టర్ మురళీధర్ పోల్, డాక్టర్ ఈ కృష్ణ, డాక్టర్ సి వెంకట్ రెడ్డి, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ శివరాం, వైద్య బృందాల చేత పరీక్షల నిర్వహించారు. మధుమోహ పరీక్షలు వి సంపత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో 538 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ 350 మందికి నిర్వహించారు. కంటి పరీక్షలు 62 మందికి బి. వెంకట్ నిర్వహించగా 21 మందికి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా ఫాస్ట్ గవర్నర్లను ఘనంగా శాలువాలతో సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ జూలూరి రమేష్ బాబు, మాజీ అధ్యక్షులు లయన్ కండె సత్యనారాయణ,యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, పసుల లక్ష్మారెడ్డి, క్యాంపు చైర్మన్ పి నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ పి వెంకట్ రెడ్డి, లయన్ సభ్యులు బి రామచంద్ర రెడ్డి, రామ్మోహన్ రావు, మిట్టపల్లి అంజయ్య, వి సంపత్ కుమార్, జి యాదయ్య, జూలూరి రమేష్, జె లింగయ్య, జీ నరసింహ, బి వెంకటేష్, ఏ శేఖర్ రెడ్డి, సునంద, వసంత, అనిత, పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సీజ్

**షాద్నగర్, మార్చి 18:(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వైద్య వైఫల్యం కారణంగా వ్యక్తి మృతి చెందిన సంఘటనపై చర్యలు తీసుకోవడం జరిగింది. రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు షాద్నగర్ డిప్యూటీ డి.ఎం. అండ్ హెచ్.ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి నిన్న బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి, 50 ఏళ్ల సామ్య నాయక్ అనే వ్యక్తి, కేశంపేట మండలం కోనాయిపల్లి పరిధిలోని లచ్చుతాండకు చెందిన వ్యక్తి, చికిత్స సమయంలో మృతి చెందినట్లు పేర్కొనబడింది. ఈ విషయమై ఆసుపత్రి సిబ్బందితో డాక్టర్ విజయలక్ష్మి చర్చించి, అవసరమైన అన్ని డాక్యుమెంట్లు, రిజిస్టర్లు, కేస్ షీట్లు, ల్యాబ్ రిపోర్టులను సేకరించారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, దీనిపై పూర్తి నివేదిక తయారు చేసి జిల్లా వైద్యాధికారికి సమర్పించనున్నట్లు తెలిపారు. జిల్లా వైద్యాధికారులు ఈ నివేదికలను పరిశీలించి, ఆసుపత్రి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకునే సూచన చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, ఫార్మసిస్ట్ ఉదయ్ కుమార్, మరియు ల్యాబ్ టెక్నీషియన్ వెంకటముని పాల్గొన్నారు.

# బి.ఆర్.యస్.వి నాయకుల ముందస్తు అరెస్ట్




**కల్వకుర్తి, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు నిరసనలు, ధర్నాలు దీక్షలు చేయవద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ధర్నా చేయాలని నిర్ణయం తీసుకున్న బి.ఆర్.యస్.వి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు బి.ఆర్.యస్.వి రాష్ట్ర పిలుపుమేరకు ధర్నా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.అరెస్ట్ అయిన వారిలో బి.ఆర్.యస్.వి జిల్లా నాయకులు వట్టేపు కిషోర్,బి.ఆర్.యస్.వి కల్వకుర్తి మండల అధ్యక్షులు దారమని గణేష్ , ఉపాధ్యక్షులు నాగరాజు , ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుష్పకుల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# విజయ కార్డియాక్ మేటర్నిటీ మరియు జనని చిన్న పిల్లల ఆసుపత్రి అధ్వర్యంలో మెగా వైద్య శిబిరం విజయవంతం

**-పాల్గొన్న డాక్టర్ చందులాల్ రాథోడ్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయలక్ష్మి**



**షాద్ నగర్, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కందివనం గ్రామం లో ఈ రోజు విజయ కార్డియాక్ & మేటర్నిటీ మరియు జనని చిన్న పిల్లల ఆసుపత్రి అధ్వర్యంలో డాక్టర్ చందులాల్ కర్డియాలాజిస్ట్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరం లో 350 మంది స్త్రీలు మరియు పురుషులు పాల్గొని హెల్త్ చెక్ అప్ చేయించుకున్నారు.ఇందులో గుండె సంబంధిత పరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఇందులో 26 మందికి కొత్తగా షుగర్,36 మందికి బీపీ,32 మందికి గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్టు తెలిసింది.వారందరికీ ఉచితంగా మందులు, సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.అదేవిదంగా జనని చిన్న పిల్లల వైద్యాశాల అధ్యర్యంలో డాక్టర్ రమాకాంత్ నాయుడు, డాక్టర్ చైతన్య పాల్గొని 96 మంది చిన్నపిల్లలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, నాయకులు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినందుకు విజయ కార్డియాక్ & మేటర్నిటీ మరియు జనని చిన్న పిల్లల ఆసుపత్రి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే అవసరం ఉన్న ప్రతి గ్రామం లో ఇలాగే ఉచితంగా మెగా వైద్య శిబిరం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ చందులాల్ రాథోడ్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ రమాకాంత్ నాయుడు, డాక్టర్ చైతన్య, డాక్టర్ శ్వేతా మరియు హాస్పిటల్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

# టంగుటూరులో బాల్యమిత్రుల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆలేరు ఆర్సీ, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలోని ఒక వెంచర్ డెవలప్మెంట్స్ లో కార్యక్రమం జరిగింది. బాల్యమిత్రులు టంగుటూరు గ్రామం ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. చిన్ననాటి, జ్ఞాపకాలు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలు టంగుటూరు గ్రామంలో ఆడుకున్న జ్ఞాపకాలు ఒకరినొకరు నెమరు వేసుకుంటూ ఒకపక్క బాధ ఒక సంతోషం వ్యక్తం చేస్తూ ఆట పాటలు క్రీడలు నిర్వహించినారు. టంగుటూరు గ్రామాన్ని ఆదర్శంగా గ్రామంలో మౌలిక సదుపాయాలు కోసం మా వంతు కృషి చేస్తామని అన్నారు. ముందుకు తీసుకు వెళ్తామని బాల్యమిత్రులు సుంకరి భారతమ్మ ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళ్లెం ఉపాధ్యాయులు సుంకరి భారతమ్మ ,రామచందర్ గౌడ్,వాసుదేవరావు రిటైర్డ్ ఎమ్మార్వో వాసుదేవరావు,రిటేడ్ ఉపాధ్యాయులు రఘుపతి, మహిళా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాలకు వనజ రామ్ రెడ్డి, వాస్తు శిల్ప, ఎలగందుల ఉమా రుషి పంతులు,రామ ఋషి,డాక్టర్ రాములు,టంగుటూరు గ్రామీణ వైద్యులు అశ్విని దేవి, ఉరుమల పద్మ, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు చట్టం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

**– బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ**



**కల్వకుర్తి, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి పట్టణంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగాలపరంగా అవకాశాలు కోల్పోతున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలలో కల్పించడానికి రూపొందించిన బిల్లును తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ప్రవేశపెట్టడం ఆ బిల్లుకు భారతీయ రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ సిపిఐ ఎంఐఎం పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలపడం జరిగింది. ఈ బిల్లును స్వాగతిస్తూ చొరవ తీసుకున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా కేవలం బిల్లు తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఆర్డినెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది , ఇంతకుముందుకు తమిళనాడు రాష్ట్రంలో ఏ విధంగా అయితే 50 శాతం నుంచి రిజర్వేషన్లు ఇస్తున్నారు దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తో కలిపి 60 శాతం ఉన్నది కాబట్టి ఇప్పుడు బీసీ బిల్లుకు ఎలాంటి అడ్డంకులు ఉండవని స్పష్టంగా తెలుస్తుంది

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడా 70 ఏళ్ల చరిత్రలో బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటు తనం తెలంగాణలో కనబడుతుంది కాబట్టి తమిళనాడులో మాదిరిగా బీసీ బిల్లును షెడ్యూల్ 9లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ సందర్భంగా బీసీ బిల్లు పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదం పొందేలా చేసిన బిఆర్ఎస్,బిజెపి,సిపిఐ,ఎంఐఎం పార్టీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి గోపాల్ ముఖ్య సలహాదారులు సదానందం గౌడ్,కానుగుల జంగయ్య, రమేష్ బాబు, భాను చందర్, భాస్కర్ పాల్గొన్నారు

## నాగర్ కర్నూల్ ప్రభుత్వ కళాశాల సమస్యపై అసెంబ్లీలో చర్చ



**నాగర్ కర్నూల్, మార్చి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాల భవనం 1969లో నిర్మించబడినప్పటి నుండి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, టెక్నికల్ విద్య అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో పేర్కొన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించి, వెంటనే నూతన కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సంబంధిత మంత్రిని కోరారు. మంత్రి ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదనంగా, నాగర్ కర్నూల్ జిల్లాలో టెక్నికల్ కోర్సులకు సంబంధించిన కళాశాలలు లేవని, జేఎన్టీయూ తరహాలో ఒక టెక్నికల్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సూచించారు. ఈ ప్రతిపాదన విద్యార్థుల భవిష్యత్తుకు మేలుకలిగించే చర్యగా భావించబడుతోంది.

## రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగులకు స్వయం ఉపాధి



**వెల్దండ, మార్చి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్రంలో రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించినట్లు వెల్దండ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ముదిగొండ రమేష్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని తెలిపారు. రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులకు సుమారు 6 వేల కోట్ల రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుందని, ఒక్కో లబ్ధిదారుడికి రూ.4 లక్షల వరకు రాయితీతో రుణం అందించనున్నట్లు వివరించారు. 60-80% వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరమని, ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ముదిగొండ రమేష్ పేర్కొన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను సమన్వయంతో అమలు చేస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.

## కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం..!

**-వనపర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్**
**-అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదంపై హర్షం**



**వనపర్తి,మార్చి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు వనపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం బీసీ కుల గణన చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన పూర్తి చేసి శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టి బిల్లులు తీర్మానం ఆమోదించిన సందర్భంగా వనపర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.ఆవుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. బీసీ కుల గణన బిల్లుతో రాజకీయ,విద్య,ఉపాధి రంగాలకు దొహదపడుతుందని బీసీ కుల గణన బిల్లు చారిత్రాత్మకమని ఆనందం వ్యక్తం చేశారు. బీసీ కుల గణన పూర్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, అదేవిధంగా సహకరించిన అఖిలపక్ష నాయకులకు కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**వంగూర్, మార్చి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నాలుగు రోజుల క్రితం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గుండెపోటుకు గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన త్వరగా కోలుకొని తిరిగి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరుతూ వంగూర్ మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని, మంచి ఆరోగ్యాన్ని దేవుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీటీసీ బాదముని రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నారామోని చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు ఎస్కే గఫూర్, ఆలయ చైర్మన్ శేఖర్ సహా సైదులు, రమేష్, సురేష్, మల్లేష్, శ్రీను, గెలవయ్య, ఎల్లా, హరినాథ్, దశరథం, అజయ్, కొండల రామస్వామి, నందు, శ్రీశైలం, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం పేరుతో తెలంగాణకు వెలుగు:

**-గంగవరం రామకృష్ణారెడ్డి**



**వనపర్తి,మార్చి18( నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలోని తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రకటించడం తెలంగాణకు, యూనివర్సిటీకి వెలుగు వంటిదని వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో కవులు లేరని హేళన చేసిన నాడు తెగువతో తెలంగాణ కవుల సమ్మేళనం ద్వారా తెలంగాణకు తెలుగు వెలుగును చూపి, గోల్కొండ పత్రికను, స్థాపించి స్వాతంత్ర పోరాటంలో తమ వంతు పాత్రను పోషించిన తెలంగాణ ముద్దుబిడ్డ, వనపర్తి మొట్టమొదటి శాసనసభ్యుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు రేవంత్ రెడ్డికి ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నిర్లక్ష్యపు చూపుతో ఆగిన మహిళా ప్రాణం




**కల్వకుర్తి, మార్చి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్యామల భర్త శేఖర్ గౌడ్ అనే మహిళా ప్రసవానికి సోమవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వెల్లారు మంగళవారం రోజు మహిళ ప్రసవం కోసం డాక్టర్లు చాలా కష్టపడ్డారు..మహిళ కు రక్తం తక్కువ ఉండటంతో,రక్తం తెప్పించి మరి డెలివరీ చేశారు. అయినా ఆమెకు బ్లీడింగ్ అవడంతో హైదరాబాద్ లోని జార్జీఖానా ఏరియా ఆస్పత్రి రిఫర్ చేశారు.మహిళ కి ఎమర్జెన్సీ కారణంతో 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి సమాచారం అందించారు..15 నిమిషాలకు అంబులెన్స్ రావడం జరిగింది..అంబులెన్స్ డ్రైవర్ నేను ఒక పొద్దు లో ఉన్నాను,రాలేను అంటూ సమాధానం చెప్పడంతో పేషెంట్ భర్త,బంధువులు అవాక్కయ్యారు. అలాంటప్పుడు నీ డ్రైవర్ స్థానంలో వేరే వ్యక్తిని అయినా డ్యూటీ చేయాలని చెప్పాలి కదా అని డ్రైవర్ ని అడుగగా ప్రైవేట్ అంబులెన్స్ లో వెళ్ళండి అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పాడని పేషెంట్ బంధువులు ఆరోపించారు.ఒక పొద్దు ఉంటే డ్యూటీ ఉదయం చేసుకొని,సాయంత్రం వేరే వారికి అప్పచెప్పాలని ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అధికారులు చూసుకోవాలని సూచించారు ఎమర్జెన్సీ ఉంటే 108 అంబులెన్స్ ల పని తీరు ఇలాగే ఉంటాయా అని,ప్రాణం పోయిన ఎవరు పట్టించుకోరా అని అవేదన వ్యక్తం చేశారుఅధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారా అంటూ మండిపడ్డారు.అక్కడినుండి ప్రైవేటు అంబులెన్స్ లో తీసుకెళ్తున్న మహిళ మార్గ మధ్యలో చనిపోయిందని బంధువులు తెలిపారు .ప్రైవేటు ఓవైసీ హాస్పిటల్ కి తీసుకెళ్తే అప్పటికే ప్రాణం పోయింది అని హాస్పిటల్ డాక్టర్స్ తెలుపడంతో శోక సంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు .